
నవభూమి
జిల్లా అనుబంధం
04 డిసెంబర్,2024 బుధవారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in

## ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయడానికి

# అధికారులు కృషి చేయాలి


జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల –నవభూమి:** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయడానికి అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు.సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులకు కేటాయించిన బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించాలని కలెక్టర్ చెప్పారు.మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా ఆహ్వానించే ప్రక్రియను 5వ తేదీన ప్రారంభించాలన్నారు.సీఎం వచ్చే హెలిప్యాడ్ ప్రాంగణానికి ప్రతిష్టమైన భద్రత కల్పించాలన్నారు.పాఠశాల నాలుగు గేట్లు ఉన్నందున ఇతరులు లోపలికి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల ప్రాంగణంలోకి రాగానే ఎక్కడికి వెళ్లాలి,సీఎం వచ్చే మార్గాలకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.919 మంది విద్యార్థులు ఉండగా,వారితోపాటు తల్లిదండ్రులు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.అరటి తోరణాలు ఏర్పాటు చేయాలన్నారు.విద్యార్థుల సమగ్ర ప్రగతి పత్రాలపై తల్లిదండ్రులతో చర్చించే అంశానికి ఎలాంటి విఘాతం ఏర్పడకుండా చూడాలన్నారు.తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని వివరించారు.విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.పాఠశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించాలన్నారు.చెత్తాచెదారం, వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థుల తల్లులకు రంగవల్లులు,తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించాలన్నారు.ప్రతిరోజు విద్యార్థులకు తయారు చేసే మధ్యాహ్న భోజనాన్ని తల్లిదండ్రులకు వడ్డించాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం ఇదే ఆహారంతో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రుల కొరకు 23 ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి,జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్..భారీగా నగదు స్వాధీనం


డీఎస్పీ మహమ్మద్ మోయిన్

**అద్దంకి, డిసెంబర్ 3 (నవభూమి)** అద్దంకి పట్టణంలో ఈనెల 25వ తేదీన అర్ధరాత్రి సమయంలో శ్రీరామ్ ఏజెన్సీ నందు షట్టర్ తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడిన ముద్దాయిలను చీరాల డీఎస్పీ మహమ్మద్ మొయిన్ పర్యవేక్షణలో సర్కిల్ సిఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో 21 మంది సర్కిల్ రూరల్ ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది బృందాలుగా ఏర్పడి ముద్దాయిలను సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నారు. మంగళవారం కొంగపాడు డొంక వద్ద వారిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డిఎస్పి మహమ్మద్ మెయిన్ మాట్లాడుతూ కోనసీమ జిల్లాకు చెందిన బెల్లంకొండ విజయ్, సాయి సూర్య తేజలు పలు జిల్లాలలో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. ఆయా దొంగతనాలలో శిక్ష అనుభవిస్తున్న సమయంలో వీరికి పరిచయం ఏర్పడినట్లు డిఎస్పి చెప్పారు. జల్సాలకు అలవాటు పడి నేర ప్రవృత్తిని ఎంచుకున్నారని తెలిపారు. వీరు ఆయా జిల్లాలలో దొంగతనాలకు పాల్పడుతూ ఎలక్ట్రికల్ వస్తువులతోపాటు నగదును దొంగిలించి కారులో పరారు అయ్యేవారని చెప్పారు. ఈ క్రమంలోనే నిందితులు ఇరువురు అద్దంకిలో శ్రీరామ్ ఏజెన్సీ నందు దొంగతనానికి పాల్పడినట్లు మహమ్మద్ మెయిన్ తెలిపారు. వారి వద్ద నుంచి నగదు, ఎలక్ట్రికల్ వస్తువులతో కలిపి 18.14 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.

## 9 నుంచి జనవరి 5వ వరకు

# రెవిన్యూ సదస్సులు


జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల –నవభూమి :** రెవిన్యూ సదస్సులు ఈనెల 9 నుంచి జనవరి 5వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రెవిన్యూ అంశాలపై తహసిల్దార్లతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.రెవెన్యూ సదస్సులు బాపట్ల జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు.సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోగలమన్నారు.ఎట్టి పరిస్థితుల్లో అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు.రెవిన్యూ దస్త్రాలలో వివరాలు లేవని ప్రజలను వెనుకకు పంపడం ఏమిటని,వాటిపై వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించాల న్నారు.నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములను తహసిల్దార్లు పునఃపరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు.వారంలోగా దస్త్రాలన్నీ పరిశీలించి నివేదిక పంపాలన్నారు.వాటి పర్యవ స్థానాలను ముందస్తుగా గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.పీజీఆర్ఎస్‌లో అర్జీల పరిశీలన పక్కాగా ఉండాలన్నారు.నాణ్యతతో పరిష్కరించకపోవడంతోనే అర్జీలు పునరావృతం అవుతున్నాయన్నారు.బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు.శాసనమండలి ఎన్నికల నిర్వహణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు.ఇప్పటివరకు 3,868 అర్జీలు నమోదయ్యాయన్నారు.5వ తేదీలోగా వాటిని పరిష్కరించాలన్నారు.సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా కొరకు 5,843 అర్జీలు వచ్చాయని వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు.నీటి సంఘాల ఎన్నికలకు ఈనెల 5వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని కలెక్టర్ చెప్పారు. భూముల రీ సర్వేలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.3,900 ఎకరాల భూముల వివరాలు ప్రాధాన్యత క్రమంలో అప్లోడ్ చేయాలన్నారు.రైతుల నుంచి నీటి తీరువా పన్నులు వసూలు చేయాలన్నారు.జిల్లాలో ఖాతాదారులు,డిమాండ్ వివరాలను వీఆర్వో లాగిన్‌లలో నిక్షిప్తం చేయాలన్నారు.ఇప్పటివరకు జరిగిన పురోగతిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎన్ని గ్రామాలలో నీటి సంఘాలు ఉన్నాయి సభ్యుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఆయన పలు సూచనలు చేశారు. జాతీయ రహదారుల సంస్థకు అవసరమైన భూముల సేకరణ తక్షణమే చేపట్టాలన్నారు. భూముల సేకరణలో సమస్యలను తక్షణమే పురస్కరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,ఆర్డీవోలు,అన్ని మండలాల నుంచి రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్‌ను కలిసిన మాల మహాసేన నాయకులు గంట పండు

### మాలల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయండి



**దెందులూరు డిసెంబర్ 3 నవభూమి** ఆంధ్రప్రదేశ్ మాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ డా. విజయ్ కుమార్ ను దెందులూరు మండలం కొత్తగూడెం పంచాయతీ శివారు కొమిరేపల్లి గ్రామానికి చెందిన దళిత సంఘం నాయకులు. మాల మహాసేన ఏలూరు జిల్లా కార్యదర్శి గంటా పండు విజయవాడలోని అమరావతి కార్యాలయంలో మాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విజయకుమార్ ను గంటా పండు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీలు అభివృద్ధి మాలల సంక్షేమానికి కృషి చేయాలని మాలలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరార

## దెందులూరు శౌరిపురంలో ఘనంగా పునీత ఫ్రాన్సిస్ శౌరీ పండుగ

### పాల్గొన్న వేలాది మంది క్రైస్తవులు



**దెందులూరు డిసెంబర్ 3 నవభూమి** ఆధ్యాత్మిక చింతనతో నీతి నిజాయితీలతో పాటు దయాగుణం సేవ తో మంచి మార్గంతో జీవనం కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని దెందులూరు ఆర్.సి.యం విచారణ గురువు గోడి అమ్మన్ రాజా అన్నారు. మంగళవారం దెందులూరు గ్రామ పంచాయతీ పరిధిలోని శౌరీపురంలో పునీత ఫ్రాన్సిస్ శౌరీ పండుగ సందర్భంగా దెందులూరు ఆర్.సి.యం విచారణ గురువు గోడి అమ్మన్ రాజా . ఫాదర్ డాక్టర్ ఇంజెపాల్. పాదర్ తంబి. ఫాదర్ రవి కిరణ్ సహాయక గురువులు బాలరాజు కిరణ్. సంఘ కాపరి తనికొండ లాజర్ వందలాదిమంది గ్రామస్తులు క్రైస్తవులు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు గొరుముచ్చు చంటి మారుమూడి యేసు.బేతే మునియ్య.గుజ్జు బాలాజీ. దేవి జోజి తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంఘస్తులు విశ్వాసులు పాల్గొన్నారు





# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

- ఎన్నారై స్వచ్ఛందసేవ,రాజకీయ ప్రముఖుల నుంచి సేవచేస్తూ శభాష్ అనిపించుకుంటున్న సుమన్
- గుండుగోలను గ్రామ వాట్సాప్‌గ్రూప్ ద్వారా సహాయం
- సీనియర్ జర్నలిస్ట్ సుమన్‌కు అన్ని వర్గాల నుంచి ప్రశంసలు





**ఏలూరు డిసెంబర్ 3 నవభూమి** ఏలూరు జిల్లా భీమడోలు మండలం గుండుగొలను గ్రామానికి చెందిన అరసంకుల సోములు కుమారుడు చైతన్య కృష్ణ కు గత నాలుగేళ్లుగా కీళ్ల వాతంతో నడవలేని పరిస్థితి ఏర్పడింది. తండ్రి సోములు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కొంత ఆర్థిక సహాయం ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ద్వారా అందించారు. వెన్నుముక ఆపరేషన్ రెండు వైపులా చేయడానికి అవి సరిపోక, సోములు ఆర్థిక స్థితిగతుల మేరకు గుండుగొలను గ్రామంలో పలువురు స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు. వాటిలో కొంత భాగం మన గుండుగొలను అనే వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన నగదును మంగళవారం గుండుగొలనులో సోములు ఇంటివద్ద గ్రూప్ కమిటీ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా తన ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సహకరించిన వారందరికీ సోములు ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమంలో మన గుండుగొలను వాట్సాప్ గ్రూప్ కమిటీ సభ్యులు టి. సుమన్ బాబు, కర్రి దిలీప్ కుమార్, బాలినేని అనిల్ తదితరులు సోములు కుమారుడిని పరామర్శించి నగదును అందజేశారు. అయితే గుండుగోలు గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో కోట్లు రూపాయలు ఉంటేనే సేవ చేయడం కాదని పేదలైనా సరే మంచి దయాగుణం సేవా చేయాలనే తపన మంచి మనసుతో సేవాగుణంతో మంచి చేయవచ్చు అంటూ గుండుగోలను చెందిన సీనియర్ జర్నలిస్ట్ టి సుమన్ ఎంతోమంది జర్నలిస్టులకు రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో కష్టంలో బాధల్లో ఇబ్బందుల్లో రోడ్డు ప్రమాదాల బారిన పడి అనారోగ్య బారిన పడిన వారి ఆర్థిక వైద్య ఇబ్బందులను గుర్తించి వారికి వైద్య సేవలు అందేలా. ఆర్థిక భరోసా కల్పిస్తూ వారిని తన గుండుగోలను అనే వాట్సాప్ గ్రూపు ద్వారా దాతలను మంచి మనసున్న వారిని చైతన్య పరుస్తూ సమన్వయం చేసుకుని వారితో కలిసి తన చిన్న వ్యాపారం ద్వారా సుమన్ కు వచ్చే ఆ కాస్త వచ్చే నగదులో సగం సంఘ సేవకు సేవా కార్యక్రమాలు ఖర్చు పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్న సీనియర్ జర్నలిస్ట్ సుమన్ బాబును నేటి జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది సేవ చేయాలంటే శాసనసభ్యులుగాను ఎంపీగాను కోట్లు సంపాదిస్తేనే సేవ చేయడం కాదు తనకున్న దాంట్లోనే కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేసి శభాష్ అనిపించుకుంటూ సుమన్ గుండుగోలు గ్రామస్తుల మనుషులతో పాటు అందరి మనసులను దోచుకుంటున్నారు

# రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేయించండి

- దెందులూరు ఫ్లైఓవర్ సాధన సమితి కన్వీనర్ మద్దా భూషణం
- ఫ్లైఓవర్ మంజూరుకు కృషి చేయండి



**దెందులూరు నవంబర్ 3 నవభూమి** మెట్ట గ్రామాలు. దెందులూరు రైల్వే గేటు (ఎల్ సీ 354 )వల్ల అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయని వెంటనే దెందులూరు రైల్వే గేట్ స్థానంలో ఫ్లైఓవర్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని దెందులూరు మండలం రామారావుగూడెం గ్రామానికి చెందిన ఫ్లై ఓవర్ సాధన సమితి కన్వీనర్ మద్దా భూషణం ఏలూరు పార్లమెంటు ఎంపీ పూట్టా మహేష్ యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మద్దా భూషణం మాట్లాడుతూ దెందులూరు రైల్వే గేట్ స్థానంలో 2022 సంవత్సరంలో అండర్ పాస్ బ్రిడ్జి మంజూరు అయిందని కానీ మెజార్టీ ప్రజల ఆలోచన ప్రకారం సౌకర్యవంతంగా ఫ్లైఓవర్ నిర్మించాలని ప్రజలందరూ డిమాండ్ చేయడంతో 2023 వ సంవత్సరంలో అండర్పాస్ రద్దయిందని ఎంపీ కి భూషణం తెలిపారు. ద్వారకాతిరుమల తిరుమల పుణ్యక్షేత్రం దెందులూరు పంగిడిగూడెం మీదుగా చాలా దగ్గరగా ఉండటం వలన ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీనికి తోడు గేటుకి దగ్గరలో ఇరువైపులా పలు పరిశ్రమల సైతం రావడం భక్తులు పాదయాత్రగా ఇదే రోడ్డు మీద వెళ్లడం వల్ల గేటు పెద్ద సమస్యగా మారిందని ప్రతి 20 నిమిషాలకు గేటు పెడితే అర్ధగంటపాటు గేటు వద్ద నిలిచిపోవడం వల్ల అటు రైతులు ఇటు వ్యాపారస్తులు పరిశ్రమల యాజమాన్యులు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనికి తోడు అంబులెన్స్ సైతం అర్ధగంటకు పైగా ఇక్కడ నిలిచిపోవాల్సి వస్తుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ ను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మద్దాభూషణం ఎంపీ మహేష్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన ఢిల్లీలో రైల్వే మంత్రిత్వ మాట్లాడి రైల్వే గేట్ స్థానంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి కృషి చేస్తానని కేంద్ర ప్రభుత్వ విధానం కూడా దేశంలో ఎక్కడ రైల్వే గేటు అనేది ఉండకూడదనే ఉద్దేశంతో ఉందని సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారని మద్దా భూషణం మీడియాకు తెలిపారు.

# టిడిపి కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ అన్ని పథకాలు అందేలా చూస్తాం

## టిడిపి మండల అధ్యక్షుడు మాగంటి



**దెందులూరు డిసెంబర్ 3 నవభూమి** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాలు అర్హులకు అందించే విధంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాలు సూచనలతో గట్టి చర్యలు తీసుకుంటున్నామని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు. మంగళవారం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామంలో గోపన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. టిడిపి బూత్ ఇన్చార్జ్ మారగాని సత్యనారాయణ. టిడిపి నాయకులు ఏనుగు కేబుల్ శీను. బజారు గణేషు. తెలుగు యువత నాయకులు బోర్రా చందు. కోలంటి దుర్గ భవాని ప్రసాద్. టిడిపి నేతలతో కలిసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు గ్రామంలో పర్యటించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు వాటి సమస్యల పరిష్కారానికి మిల్లు బాబు అక్కడకక్కడే అధికారులతో మాట్లాడి సంవత్సరం పరిష్కరించారు ఈ సందర్భంగా మిల్లు బాబు మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరికీ అన్ని పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకున్నామని గత వైసిపి పార్టీ వారు ఇష్టం వచ్చినట్లు అవినీతి చేస్తూ పథకాలను అందనివ్వలేదని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు జనసేన పార్టీ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ కొండేటి హనుమంతు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# ప్రొవెన్షియల్ సుపీరియర్, తెరిస్సాకు సన్మానం




**దెందులూరు .డిసెంబర్ 3 నవభూమి** ఆధ్యాత్మిక అభివృద్ధి సేవ తత్పరత సంఘ సేవతో కృషి చేస్తున్న ప్రెవెన్షియల్ మరియ తెరిసా అభినందనీయురాలని దెందులూరు ఆర్.సి.యం చర్చి ఫాదర్ జి అమ్మన్ రాజా అన్నారు మంగళవారం దెందులూరు సెయింట్ మేరీ యూపీ పాఠశాలలో ఫ్రాన్సిస్ ఎఫ్ సి సి సభలో ప్రొవెన్షనల్ గా నియమితులైన మరియతెరిసాకు దెందులూరులో ఘన స్వాగతం సత్కారం జరిగింది. సన్మాన గ్రహీత ప్రొవెన్షనల్ మరియా తెరిస్సామాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఉపాధ్యాయులు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యాబాధన చేయాలని సూచించారు. పాఠశాల హెచ్ఎం సిస్టర్ టీనా ఉపాధ్యాయులు ఉన్నారు




## ఎస్ కె అగ్రికల్చర్ కళాశాలలో

# జాతీయ వ్యవసాయ విద్యా దినోత్సవం

**అనంతపురం డిసెంబర్ 03 నవభూమి** శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, ఆచార్య ఎన్ జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నేడు డిసెంబర్ 3న జాతీయ వ్యవసాయ విద్యా దినోత్సవం యాలేరు గ్రామంలోని పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బి. రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ " ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (%×జూ=%)కి ఈ రోజు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది కాబట్టి దీనిని వ్యవసాయ విద్యా దినోత్సవంగా గుర్తించారు. ఇది మొదటి భారతీయ కేంద్ర వ్యవసాయ మంత్రి స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి రాష్ట్రపతికినివాళి.వ్యవసాయ విద్యా దినోత్సవం భారతీయ వ్యవసాయంపై డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ యొక్క చెరగని ముద్ర యొక్క సారాంశాన్ని పొందుపరుస్తుంది. వ్యవసాయ రంగం అభివృద్ధిలో విద్య, పరిశోధన , ఆవిష్కరణల యొక్క కీలక పాత్రను నొక్కి చెబుతుందని తెలిపారు.వ్యవసాయ రంగంపై ఆయనకున్న నిబద్ధత ఆయన అంకితభావానికి నిదర్శనం. భారతదేశం యొక్క మొదటి రాష్ట్రపతిగా అంతకుముందు వ్యవసాయ మంత్రిగా ఆయన పదవీకాలం రైతుల సంక్షేమం మరియు వ్యవసాయ పురోగతి కోసం అతని తిరుగులేని న్యాయవాదాన్ని ప్రదర్శించింది. రాజేంద్ర ప్రసాద్ దృష్టిలో కేవలం పాలన మాత్రమే కాకుండా రైతుల సాధికారత, వ్యవసాయ పరిశోధనల ప్రోత్సాహం గ్రామీణ వర్గాల అభ్యున్నతి ఉన్నాయి. అతని నాయకత్వం మరియు ఆదర్శాలు తరతరాలుగా విధాన రూపకర్తలు, పండితులు మరియు వ్యవసాయ ఔత్సాహికులకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని తెలిపారు.అలాగే విద్యార్థిని విద్యార్థులకి వ్యవసాయ కోర్సు లోని వివిధ విభాగాలను వివరించి తదనంతరం ఉద్యోగ మరియు వ్యాపార అవకాశాల గురించి వివరించి పిల్లలకు అవగాహన కలిగించారు .కార్యక్రమం



లో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. బి. రవీంద్రనాథ్ రెడ్డి , ఆచార్యులు డాక్టర్. ఎం. రామకృష్ణ గారు, డాక్టర్. సి. దీప, డాక్టర్. జి. ఆదిత్య, రామాచారి, శ్రీలక్ష్మి, మౌనిక, కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్బరాయసాగర్ నుంచి నీటి విడుదల చేసి,సాగు,తాగునీటి సమస్య

# పరిష్కరించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**అనంతపురం డిసెంబర్ 03 నవభూమి** శింగనమల నియోజకవర్గము పుట్లూరు మండలం లోని సుబ్బరాయసాగర్ నుంచి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ మేరకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు,ప్రజల కు తాగునీటి విషయమై,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కె ఎం 84.00 నుండి కె ఎం 86.00 వరకు ఉన్న ఎం పి ఎస్ సి కెనాల్ ను పరిశీలించి, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యం తో కాలువ పెద్ద పెద్ద బండరాళ్లతో నిండి పోయింది. నీరు సరిగా కాలువలో పారెందుకు ఉన్న రాళ్లను,వ్యర్థాలను తొలగించేందుకు సంబంధించిన అధికారులును కొద్దీ రోజుల క్రితం ఆదేశించడమైనది. అలాగే హెచ్.ఎల్.సి. శాఖ అధికారులు తో సమీక్షలు నిర్వహిస్తూ, సాగునీటి,తాగునీటి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయడమైనదని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు. నీటి సరఫరా ప్రవాహం 130 రోజులు ఒకేలా ఉండే విధంగా అధికారులుకు నిర్దేశించినట్లు తెలిపారు. సుబ్బరాయ సాగర్ నీటి విడుదల తో, పుట్లూరు, గరువుచింతల, కోమటికుంటల గ్రామ చెరువుల కు నీరు చేరిక పట్ల



రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 03 (నవభూమి):** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని నందవరం మండల కేంద్రంలో డిఆర్డిఏ వెలుగు కార్యాలయంలో ఏపిఎం రాఘవేంద్ర అధ్యక్షతన మండల సమైక్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమాజంలో ప్రజలందరూ విభిన్న ప్రతిభావంతుల పట్ల చిన్నచూపు అవహేళన చేయకుండా వారితో స్నేహపూర్వకంగా సమాభావంతో మెలగాలని డిఆర్డిఏ నందవరం మండల ఏపిఎం రాఘవేంద్ర,అన్నారు. సమాన భావం అందరి పట్ల ప్రేమ కలిగి ఉండాలని లీగల్ కోఆర్డినేటర్ మధు తెలిపారు. ఈ సందర్భంగా ముందుగా డిఆర్డిఏ ఉద్యోగులు సిసి చిన్నమ్మ,సిసి భీమేష్, సీసీ బసన్న, మంగమ్మ, దస్తగిరి,లక్ష్మి, వీరినకి శాలవలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీసీ లు ముక్కన్న, జనార్ధన్, వసుంధర, వారు మాట్లాడుతూ దివ్యాంగులకు అవయవ లోపాలు వారికి భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం అన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక రాయితీలు శిక్షణ ప్రత్యేక సౌకర్యాలు నేటికీ అమలు పరుస్తూ వారిని గౌరవ పరుస్తుందని తెలిపారు. వికలాత్వం అనేది భగవంతుడు ఇచ్చిన గొప్ప వరం గా భావించి వారిని ఎల్లప్పుడూ సంతోషంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు చిన్నమ్మ, వసుంధర, ము, జనార్ధన్, బసన్న, భీమేష్, ఝాన్సీ ఎంఎంఎస్ అకౌంటెంట్ నాగవేణి, ఎఫ్ఈఓ అకౌంటెంట్ లక్ష్మి, వివో ఏలు దస్తగిరి, మంగమ్మ, ఈరన్న, సురేష్, బసవరాజు, బద్రి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు విద్యతోపాటు వృత్తి విద్యపై అవగహన

### వొకేషనల్ ఐటీ ట్రైనర్ మల్లికార్జున - కంప్యూటర్ శిక్షణ




**పుల్లల చెరువు–నవభూమి:** పుల్లల చెరువు మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. తొమ్మిది మరియ పదోవ తరగతి విద్యార్థులు 65 మంది ఒకేషనల్ ఎడ్యుకేషన్ లో ఐ. టి కంప్యూటర్ శిక్షణ పై విద్యార్థులకి అవగాహన కోసం ఇండస్ట్రియల్ విజిట్ భాగంగా, పుల్లలచెరువు లోని ఏపీజీపీ బ్యాంక్ ను సందర్శించారు. ఏపీజీవీబీ. బ్యాంక్ మేనేజర్ యస్ .వినోద్ కుమార్ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ లావా దేవిలు, మొబైల్ బ్యాంకింగ్, అన్ని రకాల లోన్స్ , ఇన్స్యూరెన్స్ మరియు సైబర్ క్రైమ్ నేరాలు గురించి విద్యార్థులకి అవగాహన కల్పించారు. విద్యార్థుల సందేహాలు ను తీర్చారు. ఈ కార్యక్రమం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఇండస్ట్రియల్ విజిట్ అనేది విద్యార్థులకు స్వీయ అనుభవం అని విద్యార్థులకు బ్యాంక్ సేవలు గురించి ఏపీజీపీ బ్యాంక్ మరియు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమమును ఒకేషనల్ ఐ. టీ ట్రైనర్ వై. సి హెచ్ మల్లికార్జున నిర్వహించారు.

## విఓఏల పనితీరు పరిశీలించిన సెర్ప్ అధికారులు



**పుల్లల చెరువు–నవభూమి:** మండలంలో సేర్ప్ డిపార్ట్ మెంట్ లో పనిచేస్తున్న విఓఏ సక్రమంగా పనిచేస్తున్నరా లేదా అని వారి పనితీరును పరిశిలించిన సెర్ప్ అధికారులు.సోమవారం మండలంలో పెద్ద పిఆర్సి తండా , చిన్న పిఆర్సి తండా, నరజాముల తండా, మురికి మల్ల, మల్లెపాలెం శుద్ధకురువ తండా రాచకొండ వెంకటరెడ్డి పల్లి ఉమ్మడివరం పుల్లలచెరువు జిజెపిఎస్ , పుల్లలచెరువు మ్యాక్స్, తెల్లగట్ల మటుకుల శతకోడు అక్కపాలెం వికాస్ మర్రివేముల కవలకుంట్ల పీవీపల్లి మొదలగు గ్రామ సంఘాల వివోఏ లను కలిసి ప్రాజెక్టు సంబంధించిన పనులు చేస్తున్నారో లేదో పరిశీలించారు. దాదాపు పదిమంది వివోఏల పని తీరు సరిగా లేదని మూడు గ్రామ సంఘాలకు వివోఏ అందుబాటులో లేరని వారిపై మండిపడ్డారు. వి ఓ ఏ లకు ప్రాజెక్ట్ సంబందించిన పనులు తప్పకుండా నిర్దేశించిన సమయంలో చేయాలని వారికి తెలియజేసారు. ఒకవేళ వి ఓ ఏ ల పనితీరు ఇలానే కొనసాగితే వారి గ్రామ సంఘం ఆదేశాల మేరకు కొత్తవారికి అవకాశం కల్పించే విధంగా చేస్తాము అని తెలియజేసారు. ఈ సందర్శన లో ఏరియా కోఆర్డినేటర్ డి.దానం మరియు ఏపిఎం వెంకటయ్య పాల్గొనడం జరిగింది.

## రైతులు సాగు చేసిన పంటలకు నమోదు చేసుకోవాలి: ఏవో శ్రీనివాసరావు

**కొరిశపాడు, డిసెంబర్ 3 (నవభూమి)**



కొరిశపాడు మండలంలో రబి సీజన్ లో అక్టోబర్ ఒకటో తేదీ నుండి ఆయా పంటలు సాగుచేసిన రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని ఏవో శ్రీనివాసరావు మంగళవారం తెలియజేశారు. పంట నమోదు చేసుకుంటేనే రైతులు పంట అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. పంట నమోదు తో పాటు ఒకేసారి ప్రీమియం చెల్లించి పంటల బీమా చేయించుకోవాలని శ్రీనివాసరావు తెలియచేశారు. రైతులు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఆయన సూచించారు.

### విభిన్న ప్రతిభవంతుల సమస్యలను

# పరిష్కరించేందుకు కృషి చేస్తాం

- విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల సైకిల్‌లను పంపిణీ చేసిన
- జిల్లాపరిషత్ చైర్పర్సన్ బోయగిరిజమ్మ,కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అన్నంతపురం, డిసెంబర్ 03: నవభూమి** అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలోని రూస ఆడిటోరియం హాల్ లో మంగళవారం విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల , వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ.. ఈరోజు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం కానీ నా దృష్టిలో మీరంతా అత్యంత ప్రతిభావంతులని పేర్కొన్నారు. రెండవ ప్రపంచ యుద్ధములో గాయపడి విభిన్న ప్రతిభావంతులైన సైనికులు మాత్రమే ప్రతి సంవత్సరము మార్చి 3వ ఆదివారము ఒక చోట సమావేశము జరుపుకొనేవారు. ఈ విషయాన్ని ఐక్యరాజ్య సమితిలో అమోదించి అన్నీ రకాలుగా విభిన్న ప్రతిభావంతులైన వారందరూ ప్రపంచం యావత్తు ఈ వేడుకలునిర్వహించుకోవాలని, 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల సంవత్సరముగా ఐక్యరాజ్య సమితి ప్రకటించి, ఆ సంవత్సరములో ఎన్నో కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ..అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, శారీరక లోపం ఉన్న, ఈ ప్రపంచంలో చరిత్ర సృష్టించిన లూయిస్ బ్రెయిలీ లాంటి చాలామంది గొప్పవారు ఉన్నారని, అలాగే దేశంలో, మన జిల్లాలో కూడా పారా ఒలింపిక్స్ నందు ఎన్నో పథకాలు సాధించిన వారు ఉన్నారని, వారి స్ఫూర్తితో మీరంతా ముందుకెళ్లాలని సూచించారు. సమాజంలో అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న అన్ని సాధించలేకపోతున్నారని, కానీ మీరు ఏదైనా సాధించాలని అనుకుంటే పట్టు పట్టి సాధించేవరకు నిరంతరం కృషి చేస్తూ ఉంటారని అదేవిధంగా ముందుకెళ్లాలన్నారు. నేను జిల్లా పరిషత్ చైర్మన్ అయినప్పటి నుండి ఉమ్మడి అనంతపురం జిల్లాలో కార్యాలయాలలో చాలామంది వికలాంగులని చూస్తున్నానని వారి కుటుంబానికి భారం కాకుండా ఉండేందుకు వారికి ఇచ్చిన పనిని సక్రమంగా పూర్తి చేసి వారి జీవితంలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిభావంతులకు మూడు చక్రాల సైకల్లు, వీల్ చైర్, చంక కర్రలు, కృత్రిమ అవయములు, క్యాలిపెర్స్, అంధులకు చేతికర్రలు వయోవృద్ధులకు చేతికర్రలు, శ్రవణ యంత్రములు (చెవిటి మెషిన్లు), వినికిడి లోపం ఉన్నవారికి శ్రవణ యంత్రములు (చెవిటి మెషిన్లు) బధిరులకు టచ్ ఫోన్లు డైసీ ప్లేయర్ అందిస్తున్నటువంటి పథకాలను, సదుపాయాలను వినియోగించుకుని మరింత విజయాలు సాధించే దిశగా పయనించాలన్నారు., శ్రవణ యంత్రం (వినికిడి యంత్రం) ను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఐసిడిఎస్ పిడి బియన్.శ్రీదేవి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, సూపరింటెండెంట్ వెంకటరమణ, విభిన్న ప్రతిభావంతుల సంఘ నాయకులు,, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరు తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- జిల్లాలో ఏ అధికారి అయిన లంచం అడిగితే..ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయండి
- ఫిర్యాదు చేయాల్సిన ఫోన్‌నెంబర్లు 9440440057, 9440446184
- తాసిల్దార్ లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- నెల్లూరు ఏసీబీ డిఎస్పి శిరీష వెల్లడి



**నెల్లూరు,డిసెంబర్ 3,(నవభూమి)::** నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు.ముత్తుకూరు మండలం తాసిల్దార్ రైతు వద్ద నుండి 25,000 లంచం తీసుకుంటున్న తాసిల్దార్ బాలకృష్ణను రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ డిఎస్పి శిరీష



మాట్లాడుతూ ముత్తుకూరు మండలానికి చెందిన వెంకటరమణయ్య అనే రైతు తన తల్లి కాంతమ్మకి సంబంధించిన పొలానికి అడంగల్ లో సవరణలు చేసేందుకు ముత్తుకూరు తాసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించడం జరిగిందని, అడంగల్ లో తప్పుగా పడిన నోషనల్ నంబర్ ను తీసి ఖాతా నంబర్ గా అప్డేట్ చేసేందుకు పాస్ బుక్కులు మంజూరుకు ముత్తుకూరు తాసిల్దార్ బాలకృష్ణ 25వేలు లంచం డిమాండ్ జరిగిందని, లంచం ఇవ్వలేక రైతు రమణయ్య ఎసిబి అధికారులకు సంప్రదించడం జరిగిందన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో 25,000 రూపాయలు నగదు తాసిల్దార్ బాలకృష్ణకు లంచం ఇస్తూ ఉండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు.నెల్లూరు జిల్లాలో ఏ అధికారి అయిన లంచం అడిగితే ఈ ఫోన్ నెంబర్లకు 9440440057,9440446184 అవినీతి నిరోధక శాఖ అధికారులను ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ఈ దాడుల్లో నెల్లూరు జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భారత దేశం తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ జయంతి





**దెందులూరు.నవంబరు 3 నవభూమి** భారతదేశపు మొట్టమొదటి తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆశయ సాధన కోసం విద్యార్థులందరూ కృషి చేయాలని దెందులూరు బిఆర్ నర్సింగ్ కాలేజీ కరెస్పాండెంట్ సుగిశెట్టి నూకరాజు అన్నారు. మంగళవారం దెందులూరు విజయ నగేష్ డీఈడీ మరియు బిఆర్ నర్సింగ్ కళాశాలలో భారతదేశపు మొట్టమొదటి తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పెండెంట్ సుగిశెట్టి నూకరాజు ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ప్రజల కోసం చేసిన సంఘసంస్కరణలు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు

## గుడివాడ రైలుపేటలో కుటుంబ కలహాల నేపథ్యంలో భర్తను హతమార్చిన భార్య పరారి



**గుడివాడ–నవభూమి:** 22వా వార్డులో భార్య భర్త వేధింపులు తాళ్లలేక కుటుంబ కలహాలతో కట్టుకున్న భర్తనే గొంతుకోసి చంపి పరారైంది. 22వ వార్డు రైలు పేటలో కత్తి చిన్న, జ్యోతి దంపతులు నివాసం ఉంటున్నారు.. వీరికి కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చెడు వ్యసనాలకు బానిసైనా చిన్న తరచు ఇంటికి వచ్చి గొడవలు పడుతుండడంతో విసిగిపోయిన భార్య జ్యోతి మంగళవారం ఇంటిపనిలో నిమఘ్నమవ్వడంతో మద్యం సేవించివచ్చిన భర్త జ్యోతితో వాఘ్వాదానికి ధిగి దాడి చెయ్యడంతో సహనం నసించిన భార్య జ్యోతి బ్లేడుతో భర్త చిన్నా పీక కోసి చంపింది.వీరికి ముగ్గురు పిల్లలు వున్నారు.. భర్తను హతమార్చి వెళ్తూ చిన్న తండ్రికి గొడవ పడ్డాము వెళ్లిపోతున్నని అని తెలిపి కుమారుడిని వెంట పెట్టుకొని పరారీ అయ్యింది. హత్య సమాచారం అందుకున్నా గుడివాడ 2వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసిన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

## జెట్టి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల –నవభూమి:** మండలం లోని అడివిపల్లిపాలెం పంచాయతీ పరిధిలోని సముద్రం నుంచి కాలువ కలిసే ప్రదేశంలో జరుగుతున్న జెట్టి నిర్మాణ పనులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఫిషరీస్ జేడీ,డిపివో పరిశీలించి పర్యాటక శాఖ అధికారులకి సూచనలు చేశారు. మత్యకారులు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందీ లేకుండా బోట్లు వేట చేసుకునేందుకు అన్ని దగ్గర ఉండి ప్రభుత్వం నుంచి అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని మత్యకారులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివ గోగు, ఏరిపిల్లి రమణ,ఎరిపిల్లి నూకరాజు,గోవిందు,పీక్కి శామ్యూల్, సొసైటీ ప్రెసిడెంట్ దొనే కనకరావు,చొడిపిల్లి నాగేశ్వరరావు, లక్ష్మణ్,వడరేవు మత్యకారా నాయకులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశం కార్యక్రమంలో

# ఇచ్చిన లక్ష్యాలు పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల – నవభూమి :** రాష్ట్రంలో లక్ష గృహాల గృహ ప్రవేశం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ఇచ్చిన లక్ష్యాలు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.గృహప్రవేశాలపై మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో మంగళవారం వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ సమీక్షించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గృహ నిర్మాణ సంస్థ ద్వారా రాష్ట్రంలో ఒక లక్ష గృహాల గృహప్రవేశ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్నారని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమం ఈనెల 20 నుండి 30 లోగా జరుగుతుందన్నారు. గృహప్రవేశాలు చేయుటకు సిద్ధంగా ఉన్న గృహాల లబ్ధిదారులలో ప్రతి నియోజకవర్గానికి ఐదుగురిని ఎంపిక చేయాలన్నారు.జిల్లాలోని ఆరు నియోజకవర్గాల నుండి 30 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇంటి తాళాలు నేరుగా అందజేస్తారన్నారు.అదే రోజు జిల్లాలో మిగిలిన లబ్ధిదారులకు గృహ నిర్మాణ సముదాయముల వద్ద ఒక పండగ వాతావరణంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు తాళాలు అందజేస్తారని చెప్పారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారులు,మండల స్థాయి అధికారులు వారి మండలాలలోని గృహాలను ప్రత్యేకంగా పరిశీలించి సిద్ధం చేయాలన్నారు.ఇందుకు సంబంధించి లక్ష్యాలను చేరుకోలేని వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గృహాలు లేని వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.ఓ క్రింద గృహాలు మంజూరు చేయడానికి రిజిస్ట్రేషన్ చేయించాలని కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.ఈ విధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు పేర్లు 2029 సంవత్సరం వరకు పరిగణలో ఉంటాయన్నారు.రిజిస్ట్రేషన్ చేయించుకునే వారికి వార్షిక ఆదాయం రూ. 3లక్షల లోపు ఉండాలన్నారు.ఇందుకు సంబంధించి మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు,డిఆర్డి ఎపి డిపి పద్మ, ఎస్ఇఆర్డబ్ల్యుఎస్ ఎం.అనంతరాజు,జిల్లాలోని మండల స్థాయి అధికారులు,మండల ప్రత్యేక అధికారులు,డిప్యూటీ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తీరు మారని అక్రమ చేపలు పెంపకం దార్లు



**మాడుగుల డిసెంబర్ 3 నవభూమి** మండలం లోని అక్రమ చేపలు పెంపకం దార్లు తీరు మారదు అదికారులు నోటీసులు ఇచ్చిన, బైండవర్ కేసులు పెట్టిన, వారి లాభాలు అర్జించి విచ్చలవిడిగా చేపలు పెంపకానికి చీకెన్ పసు మాసం హెూటల్స్ లో వ్యర్ధ పదార్దాలు వేసి చేపలు పెంపకం చేస్తున్నారు.మంగళవారం దేవరాపల్లి మండలం తారువా గ్రామంలో బోలె వెంకటేష్ అనే వ్యక్తి బోలేరా వ్యాన్ తో వ్యర్థ పదార్థాలు తరలించడాన్ని చూసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు డి.వెంకన్న పట్టుకోని పిసరింగ్ పోలీసు రెవెన్యూ అధికారులకు అప్పగించారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ మండలం లోని కోత్తపెంట ములకాలపల్లి మామిడిపల్లి కలిగోట్ల మారేపల్లి చేనులపాలెం దేవరాపల్లి పేద నందిపల్లి తారువా గజపతినగరం తదితర గ్రామాల్లో ఏటువంటి అనుమతులు లేకుండా దాదాపుగా పదిహేను వందల ఎకారా ల్లో అక్రమ చేపలు వ్యాపారం జరుగుతుందని తెలిపారు.ఈ చేరువుల అన్ని ఇతర జిల్లాలకు చేందిన వ్యాపారస్తులు దేవరాపల్లి మండలోని రైవాడ నీళ్ళు అనువుగా ఉండడంతో రైతులకు డబ్బులు ఆశ చూపించి భూములు లీజులకు తీసుకోని చెరువులు తవ్వకాలు చేపట్టారని తెలిపారు.ఈ చేపలు పెంపకం కోరకు మేతగా చనిపోయిన పసు మాంసం చీకెన్ గోర్రేలు మేకలు వ్యర్థాలను మరియు బ్రాండేక్సు లాంటి కంపినిలు హెూటల్స్ లో క్యాంటీన్ లో వ్యర్థాలను తీసుకు వచ్చి చేపలకు మేతగా వేస్తున్నారని తెలిపారు.దీని వలన చేపలు తినే వారికి తీవ్రమైన రోగాలు క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాదులు వస్తున్నాయని తెలిపారు.దీంతో పాటు చేరువులు ప్రక్కనే ఉన్న పసువులు పాకలు కళ్ళాలు తో పాటు చేరువుల్లో వ్రుదా నీటిని పోలాల్లోకి వదిలి పెడుతున్నారని , దీని వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రైవాడ రిజర్వేయరు నుండి రైతులకు అందవలసిన నీళ్ళను చేపలు చేరువులకు వాడుకుంటు రైతులు పోలాలకు కోన్ని సందర్బాల్లో నీళ్ళు లేకుండా చేస్తున్నారని తెలిపారు.కావున వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అక్రమంగా వ్యర్ద పదార్దాలతో చేపలు పెంపకం చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేసారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో

# ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలి

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు,డిసెంబర్ 3,(నవభూమి):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల త్రైమాసిక పరీక్షల ఫలితాలపై ప్రిన్సిపాళ్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన త్రైమాసిక పరీక్షల ఫలితాలలో కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణతశాతం బాగా తగ్గిందని,రానున్న అన్ని పరీక్షల్లో కూడా ఈ శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు చర్యలు చేపట్టాలన్నారు.ప్రధానంగా విద్యార్థులు అందరూ ప్రతిరోజూ కళాశాలకు వచ్చేలా, కళాశాలలకు రాని విద్యార్థుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఆ విద్యార్థులందరూ కూడా కళాశాలలకు వచ్చేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల్లో అమలు చేస్తున్న సంకల్ప్ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని, స్టడీ అవర్స్ ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. కళాశాలలో నమోదైన విద్యార్థులు అందరూ కూడా పరీక్షలకు హాజరయ్యేలా చూడాలన్నారు. కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను కూడా పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో ఆర్ ఐ ఓ శ్రీనివాసులు,డివిఈఓ మధుబాబు,జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌తో భేటీ అయిన కమిషనర్ సూర్యతేజ





**నెల్లూరు,డిసెంబర్ 3,(నవభూమి)::** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు మెట్రో నగరాల అధ్యయనంలో భాగంగా హైదరాబాదులోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కమిషనర్ సూర్యతేజ భేటీ అయ్యారు.అందులో భాగంగా మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ఐ.ఏ.ఎస్., ను కమిషనర్ కలుసుకున్నారు. సమావేశంలో భాగంగా రోడ్ల నిర్వహణ,పార్కుల నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ,ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ, ఆస్తుల జి.ఐ.ఎస్ మ్యాపింగ్ వంటి వివిధ అంశాలను చర్చించారు.అనంతరం జగద్గిరి గుట్ట ప్రాంతంలోని గార్బేజ్ ట్రాన్స్ఫర్టేషన్ ప్లాంట్, జీడిమెట్ల ప్రాంతంలోని సి అండ్ డి ప్లాంట్ నిర్వహణ లను కమిషనర్ సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు, ఈ.ఈ రహంతుజానీ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో వచ్చే ప్రతి అర్జీని నిశిత పరిశీలనతో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల–నవభూమి :** పిజిఆర్ఎస్‌లో వచ్చే ప్రతి అర్జీని అధికారులు నిశిత పరిశీలనతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు.పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అమలు తీరుపై జిల్లా,డివిజన్,మండల స్థాయి అధికారులతో మంగళవారం వీక్షణ సమావేశం ద్వారా కలెక్టర్ సమీక్షించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేసిన అర్జీలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.గడువు దాటితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలని చెప్పారు.నీటి తీరువా పన్ను వసూలు లక్ష్యం మేరకు సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న బకాయిలపై అధికారులు దృష్టి సారించాలన్నారు.విఆర్ఓలకు లక్ష్యాలు నిర్దేశించి వసూలు చేయాలన్నారు.అందుకోసం అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,బాపట్ల,చీరాల,రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా,చంద్రశేఖర్,రామలక్ష్మి, జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయండి

## అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు,డిసెంబర్ 3,(నవభూమి)::**నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహాలను లబ్ధిదారులకు మంజూరు చేసేందుకు అర్హతలను పునఃపరిశీలించాలని అదనపు కమిషనర్ నందన్ అధికారులను ఆదేశించారు.మెప్మా విభాగం అధికారులు,హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, నగరపాలక సంస్థ హౌసింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం అమలులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకి గృహాలను అందించాలని సూచించారు.లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలను పునఃపరిశీలించి,సంబంధిత బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరు చేయించాలని సూచించారు.ఈ సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ ఈ.ఈ దయాకర్, నెల్లూరు డివిజన్ ఈ.ఈ లు,నెల్లూరు సిటీ,రూరల్ ఏ.ఈ లు, నగర పాలక సంస్థ వార్డు అమెనిటీ కార్యదర్శులు, సి.ఎల్.టి లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా పెన్‌కాక్ సిలాట్ కాంస్య పతకం సాధించిన బాపట్ల జిల్లా కానిస్టేబుల్



**బాపట్ల - నవభూమి :** శ్రీనగర్‌లోని ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియంలో నవంబర్ 19 నుండి 21వ తేది వరకు సెకండ్ ఆల్ ఇండియా పెన్‌కాక్ సిలాట్ చాంపియన్ షిప్–2024ను జాతీయ స్థాయిలో నిర్వహించారు.వీటిలో వివిధ విభాగాల నుండి సుమారు 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే వీరంకి నరేంద్ర పెన్ కాక్ సిలాట్ ఎబోవ్ 110 విభాగంలో పోటీ పడి కాంస్య పతకం సాధించాడు.జాతీయ స్థాయిలో జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని చాటిన నరేంద్రను మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించి మెడల్‌తో సత్కరించి మెమెంటోను తన చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీనగర్‌లో జరిగిన సెకండ్ ఆల్ ఇండియా పెన్ కాక్ సిలాట్ చాంపియన్ షిప్–2024 ఎబోవ్ 110 విభాగంలో కర్లపాలెం కానిస్టేబుల్ కాంస్య పతకం సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడిరప చేయడం అభినందనీయమన్నారు. రాబోయే రోజులలో మంచి తర్ఫీదు పొంది అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఎస్పీ ఆకాక్షించారు.జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది క్రీడలలో కూడా పాల్గొనాలని సూచించారు.క్రీడలు శారీరక ఆరోగ్యం,మానసిక దృఢత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయన్నారు.క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.

# ఉరుకుంద ఈరన్న స్వామివారి హుండీ లెక్కింపు

**కౌతాళం, డిసెంబర్03(నవభూమి న్యూస్):** మండలంలోని ఉరుకుంద ఈరన్న స్వామివారి హుండీ లెక్కింపును మంగళవారం దేవాలయ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఇందులో రూ.1,15,61,077/, అన్నదానం హుండీ ఆదాయం రూ.5,13,950, బంగారం : 45 గ్రాముల 200 మీ.గ్రా., సిల్వర్ 19కేజీల 750 గ్రాములు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ కమీషనర్ , కార్యనిర్వహణాధికారి మేడేపల్లి విజయరాజు, హుండీ పర్యవేక్షణ అధికారి శ్రీ ఎస్ .వెంకటేష్, ఇన్ స్పెక్టర్ ఆదోని, దేవస్థాన పర్యవేక్షకులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఉరుకుంద సిబ్బంది, కౌతాళం పోలీస్ శాఖ సిబ్బంది మరియు శ్రీ భ్రమరాంబ సేవసమితి ఆదోని వారు పాల్గొన్నారు.



# కొవ్వలిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం






**దెందులూరు డిసెంబర్ 3 నవభూమి** దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ఆటల పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ఐ ఆర్ టి టీచర్స్ శ్రీదేవి, హేమలత చక్కగా తెలియజేశారు.. 28 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం కొవ్వలి జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం ఎస్ ఎల్ ఎన్ వి జి శర్మ, మండల ఐ ఈ కోఆర్డినేషర్ శ్రీ సుధీర్, ఫిజియోథెరపీ శ్రీ జేమ్స్ బూన్ పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది.

# జిల్లాలో సహకార సంఘాల ద్వారా రైతులకు పరకాల సరఫరా : జాయింట్ కలెక్టర్ టి నిశాంతి

**అమలాపురం. డిసెంబర్3.( నవభూమి)**14.40000. రూ విలువగల 80 బరకాలను 65 సహకార సంఘాలకు అందించాం సహకార సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు బారకాలు సరఫరా చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ టి నిషాంతి తెలిపారు. మంగళవారం అయినవిల్లి మండలం, సిరిపల్లి రైతు సేవా కేంద్రంలో నలుగురు రైతులకు జాయింట్ కలెక్టర్ బరకాలు సరఫరా చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను వర్షాల మూలంగా కోల్పోకుండా కాపాడుకోవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులకు సహకార సంఘాల ద్వారా జిల్లావ్యాప్తంగా బరకాలు అందిస్తున్నామన్నారు. అవసరమైన రైతులు పీఏసీయస్ ల ద్వారా బరకాలు తీసుకుని ఉపయోగించుకుని అవసరం తీరిన తర్వాత తిరిగి సహకార సంఘాలకు ఇచ్చేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 151 పిఎసిఎస్ ల పరిధిలో 221 క్లస్టర్లలో ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అకాల వర్షాలు కారణంగా పండించిన దాన్యం తడవకుండా కాపాడుకోవడానికి 65 పిఎసియస్ లకు 14 లక్షల 40 వేల రూపాయల విలువ గల 800 బరకాలను కొనుగోలు చేసి అందించడం జరిగిందన్నారు. సంబంధిత పిఎసిఎస్ పరిధిలో అవసరమైన రైతులకు ఆర్ఎస్కే కేంద్రాలలో పరకాల సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ముమ్మిడివరం అమలాపురం కోపరేటివ్ సబ్ డివిజన్లో 300 బరకాలు, రాజోలు సబ్ డివిజన్లో 100 బరకాలు, కొత్తపేట సబ్ డివిజన్లో 188, ఆలమూరు సబ్ డివిజన్లో 119, రామచంద్రపురం సబ్ డివిజన్లో 93 బరకాలను పిఎసిఎస్ లకు అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రథమంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే రైతులకు బరకాలు అందించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా సహకార అధికారి యస్ మురళి కృష్ణ, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

